

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 342 | హైదరాబాద్ | శుక్రవారం | 30-05-2025 | పేజీలు: 08


# 'గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే.. యుద్ధాన్ని గెలుస్తాడు'

## మోడీలో అది కనిపించలేదు..

- ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొమ్మని మోడీకి చెప్పాం..
- ప్రపంచ పటంలోనే పాకిస్థాన్ కనపడ వద్దు.. తుడిచి పెట్టు అని మోడీకి చెప్పినం
- దేశ భద్రత విషయంలో రాజకీయాలు సరికావని రాహుల్ గాంధీ చెప్పారు
- పాకిస్థాన్ పై చర్యల విషయంలో రాహుల్ గాంధీ.. ఖర్గే మద్దతు తెలిపారు
- నాలుగు రోజుల దాడుల తరువాత ఎవరు ఎవరికి లోగిపోయారు తెలీదు
- జైహింద్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం): 2019 శాసనసభ ఎన్నికల్లో నాటి ప్రభుత్వం కుట్ర చేసి తనను కొడంగల్ లో ఓడిస్తే.. పద్నాలుగు రోజుల్లో ఎంపీగా గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి గుర్తు చేశారు.. ఎన్నికల్లో రక్తాన్ని చెమటగా మార్చారని.. కాబట్టే మీ ముందు ముఖ్యమంత్రిగా నిలబడ్డానన్నారు. తాజాగా బాచుపల్లిల వీఎన్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమైన జై హింద్ ర్యాలీలో సీఎం ప్రసంగించారు.. ఖర్గే.. రాహుల్ గాంధీ.. ఆదేశాల మేరకు జై హింద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం.. రాహుల్ గాంధీ ప్రధానిగా ఉంటే పాకిస్థాన్ ను ఓడించేవారని చెప్పారు. ప్రపంచ పటంలోనే పాకిస్థాన్ కనపడద్దని.. తుడిచి పెట్టు అని మోడీకి చెప్పినట్లు వెల్లడించారు.. దేశ భద్రత విషయంలో రాజకీయాలు

మిగతా 2వ పేజీలో

# మిస్టర్ కేటీఆర్ నాతో పెట్టుకోవద్దు...

## విరుచుకుపడ్డ కవిత..


- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ కవిత
- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్
- ట్విట్టర్‌కి మాత్రమే పరిమితం కావొద్దు
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనులు చేయండి



2

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు

- అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష..
- దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు..
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం



2

# కేటీఆర్ అసలు రంగు బయట పడింది

- బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలగిపోయింది
- బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు
- మేము మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది..
- సీఎం ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు..
- కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు




2

# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు ఔట్..

## మరో కమిటీ ఇన్‌కొత్త నాటకం!

- ఎల్ అండ్ టీ లేఖతో సర్కారులో కుదుపుకమిటీ పేరిట సర్కారు సెకండాఫ్ రాజకీయ డ్రామా!
- ఎన్డీఎస్ఏ నివేదిక పేరిట ఏడాద్నిరపాటు డ్రామాలు
- నీటిని ఎత్తిపోయక పంటలను ఎండబెట్టిన సర్కారు
- తుది నివేదికతో చేతులు దులుపుకొన్న కేంద్ర సంస్థ
- అదో డొల్ల నివేదికని దిమ్మతిరిగేలా ఎల్అండ్‌టీ లేఖ
- ఏం చేయాల్నో.. ఎట్ల చేయాల్నో చెప్పాలని ప్రశ్న
- చేసేదిలేక పునరుద్ధరణకు సర్కారు నిపుణుల కమిటీ
- పునరుద్ధరణపై ఎన్డీఎస్ఏకే స్పష్టతలేదన్న నిపుణులు



3

# కొత్త పార్టీనా.. అంత సీన్ లేదు

- బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదు
- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచారు
- వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారు
- పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో అభివృద్ధి చెందుతుంది
- ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది
- రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యం
- మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటల వ్యాఖ్యలు

2



# అధిష్ఠానం ఆరా

రాష్ట్రంలో పార్టీ పరిస్థితేమిటి?.. సర్కారుపై ప్రజల అభిప్రాయమేంటి?..

- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నది?
- నేతలను ఆరా తీసిన నటరాజన్
- నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్
- పరిస్థితులను చక్కదిద్దాలనే ఆలోచనలో హైదరాబాద్‌కు..
- మంత్రి పదవి కోసం నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేల పయనం?




2

## మిస్టర్ కేటీఆర్ నాతో పెట్టుకోవద్దు...
# విరుచుకుపడ్డ కవిత..

- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్
- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ కవిత
- ట్విట్టర్‌కి మాత్రమే పరిమితం కావొద్దు
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనులు చేయండి

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న కోవర్టులే తనను ఓడించారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఇంటి ఆడ బిడ్డపైనే పేయిడ్ వార్తలు రాయిస్తున్నారు. లేఖ ఎవరు బయటపెట్టారో చెప్పమంటే నాపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో కేటీఆర్‌ను టార్గెట్ చేసి విమర్శలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని ప్రశ్నించారు. తనది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. లీక్ వీరులను బయట పెట్టండి అంటే గ్రీక్ వీరులు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్సీ కవిత తాజాగా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. ఏది ఉన్నా నేను సూటిగానే మాట్లాడతాను. వెన్నుపోటు రాజకీయాలు చేయను. నేను కేసీఆర్ లాగే నేను ఏదైనా సూటిగానే మాట్లాడతాను. తిక్క తిక్కగానే ఉంటాను. పార్టీని నడిపించే సత్తా మీకు లేదు.. నాకు నీతులు చెబుతున్నారా?. వరంగల్ మీటింగ్ సక్సెస్ అయ్యిందని చెప్పుకుంటున్న వాళ్లను చూసి జనం నవ్వుకుంటున్నారు. ఏమైనా ఉంటే.. పార్టీ ఫోరమ్ లోపల మాట్లాడాలి అన్నారు. నేను బయటే మాట్లాడతాను. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సోయితో పరిపాలన జరగట్లేదు అని అన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదు.. ఏది ఉన్నా నేను ముక్కు సూటిగానే మాట్లాడతాను.

**ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?..**

అంతర్గత విషయాలపై లేఖ రాస్తే ఎందుకు బయటపెట్టారు. నేను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారు. బీఆర్ఎస్‌లో నాకు ఒకే నాయకుడు కేసీఆర్.. నాకు ఇంకెవరూ నాయకులు లేరు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని నేను అంగీకరించను. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన చేసే కార్యచరణ చేయనివ్వండి. నాది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. నేను కాంగ్రెస్‌తో 2013లోనే మాట్లాడాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు మాట్లాడలేదు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని సెటైర్లు వేశారు. బీజేపీ వాళ్లు కట్టిన ఆసుపత్రి ఓపెనింగ్‌కి వెళ్ళిన వాళ్ళు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని అన్నారు.

**నేను అసలే మంచి దాన్ని కాదు..**

డబ్బులు ఇచ్చి నాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు. నన్ను అరెస్ట్ చేసే సమయంలో కేసీఆర్ వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అని అడిగితే కేసీఆర్ వద్దని చెప్పినట్టు తెలిపారు. పార్టీ చేయలేని పనులను జాగృతి తరఫున నేను చేసి చూపించాను. కేసీఆర్ తప్ప ఇప్పుడు నన్ను విమర్శిస్తున్న వారు ఏం చేశారో చెప్పాలి. నేను ఎప్పుడూ పదవులు అడగలేదు. కేసీఆరే నాకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పార్టీ నడిపించే సత్తా లేదు.. నాకు నీతులు చెబుతున్నారా అని మండిపడ్డారు. నేను కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ కోసం పోరాటం చేశాను. నేను మంచి దాన్ని కాదు.. నాతో పెట్టుకోవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు.

**బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..**

అలాగే, పార్టీ చేసే పనులు నేను సగం చేస్తున్నాను. అందుకే తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. కేసీఆర్‌కి కాళేశ్వరం నోటీసులు ఇస్తే.. పార్టీ పరంగా ఏం చేశారు?. తెలంగాణ తల్లి విగ్రహం మారిస్తే.. ఈ బీఆర్ఎస్ పార్టీ ఏం చేసింది?. అదానీ టీ షర్ట్స్ వేసుకొని హంగామా చేసి వదిలేశారు.పార్టీ కోసం కేసీఆర్‌కు వంద లేఖలైనా రాస్తాను.నేను 25ఏళ్ల నుంచి కేసీఆర్‌కు లేఖలు రాస్తున్నాను. ప్రతీసారి లేఖలు చూడగానే కేసీఆర్ వాటిని చించేస్తారు.. కానీ, ఈసారి ఏమైందో లేఖ బయటకు వచ్చింది. అలాంటి లేఖను ఎందుకు బయట పెట్టారు. నేను జైలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, నేను బీజేపీలో కలపవద్దని చెప్పాను. వందకు 101 శాతం బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్రయత్నం జరుగుతోంది. నేను పార్టీలో ఉంటే బీఆర్ఎస్.. బీజేపీలో కలిసే అవకాశం ఉండదు. నేను ఉంటే అది కుదరని పని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారు. నేను కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాను. ఇవాళ తెలంగాణ వ్యతిరేకులు పనిచేస్తున్నారు. అది అడ్డుకునే ప్రయత్నం పార్టీ చేయట్లేదు. కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది ఇప్పుడు చెప్పలేను.. డెడ్‌లైన్ అంటూ ఏమీ లేదు' అని చెప్పుకొచ్చారు.

# కేటీఆర్ అసలు రంగు బయట పడింది

- బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలిగిపోయింది
- బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు
- మేము మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది..
- సీఎం ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు..
- కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

కేటీఆర్ అసలు రంగు బయటపడిందని.. కేటీఆర్ ట్విట్టర్ లో కాదు.. జనాల్లోకి రా అని కవిత కూడా చెప్పిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కుటుంబంలో ఉన్న సవాళ్లకు సమాధానం చెప్పుకోలేని కేటీఆర్.. ప్రజలకు ఏం చేస్తాడు? అని ఎద్దేవా చేశారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై స్పందించిన ఆయన.. కవిత కామెంట్స్ తో కేసీఆర్ అసలు రంగు బయటపడిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలిగిపోయిందని తెలిపారు.

"బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది.. మా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు.. కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే.. కుటుంబాన్ని చక్కదిద్దుకోలేని కేటీఆర్ ఇంకేదో మాట్లాడుతున్నాడు.. బీజేపీ తో డీల్ పైన బీఆర్ఎస్ పార్టీ తన కార్యకర్తలకు సమాధానం చెప్పాలి.. రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నప్పటికి తెలంగాణ ప్రజలు మా వైపు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.. పార్టీ పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణ ప్రజలతో పేగు బంధం తెగిపోయింది. కవిత ప్రశ్నలకు కేసీఆర్, కేటీఆర్ సమాధానం ఎందుకు చెప్పడం లేదు.?" అని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

# సంస్థాన్ నారాయణపురం లో ప్రపంచ 11 వ యోగ దినోత్సవ కార్యక్రమం

**నారాయణపురం,మే 29(ప్రజాక్షేత్రం ):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 11వ ప్రపంచ యోగ దినోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ యోగ సమావేశం కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత పాల్గొని యోగా సమావేశ కార్యక్రమాన్ని యోగ ఇన్స్పెక్టర్లు సిలివేరి సైదులు సరిత ఆర్కే నాయుడు తో కలసి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యోగ యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను అక్కడ ఉన్నటువంటి చిన్నారులకు వివరించడం జరిగినది.ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఉదయం యోగ ఆసనాలు మరియు ప్రాణాయామాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చక్కటి శరీర ఆకృతిని సంపాదించుకోవాలని మానసిక ప్రశాంతతను ఒత్తిడిను యోగాతోటి జయించవచ్చని నిరూపితమైందని ప్రతి ఒక్కరూ యోగ ఉపయోగించుకోవాలని వారు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యశాల డిస్పెన్సరీ నారాయణపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత,యోగ ఇన్స్పెక్టర్లు సిలువేరు సైదులు సరిత ఆర్కే నాయుడు ఆశా వర్కర్లు పారిజాత సుమలత క్రాఫ్ట్ టీచర్ శివరంజని శ్రావణ్ గణేష్ మురళి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# 'గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే.. యుద్ధాన్ని గెలుస్తాడు'
# మోడీలో అది కనిపించలేదు..



మొదటిపేజీ తరువాయి

సరికావని రాహుల్ గాంధీ చెప్పారన్నారు..పాకిస్థాన్‌పై చర్యల విషయంలో అఖిలపక్షం పిలిస్తే..రాహుల్ గాంధీ.. ఖర్గే దానికి సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. నాలుగు రోజుల దాడుల తరువాత ఎవరు ఎవరికి లొంగిపోయారు తెలీదన్నారు..

ట్రంప్ మధ్యలో వచ్చి యుద్ధం ఆపిన అంటూ చెప్పారని.. కాల్పులు ఆపినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలవలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు..నాకయత్వం అంటే ఆషామాషీ కాదని.. యుద్ధం అంటే ధైర్యం ఉండాలన్నారు. నాటి ప్రధాని ఇందిరమ్మను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకున్నారన్నారు. నాడు ఇందిరాగాంధీ చైనాను సరిహద్దుల వరకు తరిమి కొట్టి.. బాగా బుద్ధి చెప్పారన్నారు. పాకిస్థాన్ ఇండియా యుద్ధం చేస్తుంటే అమెరికా మనల్ని భయపడితే..వాళ్ళని ఎదిరించారని తెలిపారు.పాకిస్థాన్‌కు అమెరికా సపోర్ట్ చేస్తా అంటే నువ్వు కూడా వాళ్ళతో పాటు యుద్ధానికి రానీ సంగతి తెలుస్తా అని ఇందిరా గాంధీ చెప్పారని.. పాకిస్థాన్‌ను ఎలా ఓడించాలి అనే ఆలోచన లేకపోతే ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొమ్మని మోడీకి సూచించామన్నారు.

"మొట్టమొదటగా తిరంగా ర్యాలీ తీసి సైనికులకు కేంద్రానికి అండగా ఉన్నాం..పాకిస్థానోడు మన వాళ్ళని చంపితే బీజేపీ నాయకులు గాడిద పళ్లు తోముతున్నారా.? రాష్ట్రాలను తిరుగుకుంటూ రాహుల్ గాంధీని తిడుతున్నారు మోడీ.. ఎందుకు తిడుతున్నాడో ఆయనకు అయిన తెలుసా.! చైనా పాకిస్థాన్‌లను బయటపెట్టిన కాంగ్రెస్ పార్టీని మోడీ విమర్శిస్తున్నారు. అసలు బీజేపీ తిరంగ ర్యాలీని ఎందుకు తీస్తుంది. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం ఎంత వరకు కరెక్ట్? గొప్పల కోసమే తప్పా పాకిస్థాన్ తో యుద్ధం చేసే పని.. శక్తి బీజేపీ వాళ్ళకి లేదు..ట్రంప్‌కు మోడీ భయపడ్డాడు కాబట్టే యుద్ధం ఆపారు. పాకిస్థాన్ తో జరిగిన దాడుల్లో ఎన్ని రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయో చెప్పండి.? ఎందుకు రాఫెల్ యుద్ధం విమానాలు కూలిపోయాయో చెప్పమంటే.. ఎందుకు చెప్పడం లేదు. జై హిందూ యాత్ర రాజకీయాల కోసం కాదు.. పార్టీ కోసం కాదు.. దేశం కోసం.. ఓ తలకుమాసినోడు కాంగ్రెస్ ఏం చేసింది అంటాడు.. కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇల్లు లేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రాహుల్ గాంధీ ఒక్కరే.. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం.. రాహుల్ గాంధీ ప్రధానిగా ఉంటే పాకిస్థాన్ ను ఓడించేవాడు.. అపరకాళీ ఇందిరా గాంధీ మనవడు రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిని చేయడమే మన లక్ష్యం.." అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



# కొత్త పార్టీనా.. అంత సీన్ లేదు

- బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదు
- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచారు
- వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారు
- పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో అభివృద్ధి చెందుతుంది
- ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది
- రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యం
- మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటల వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

ఇవాళ ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు.

బీజేపీ ప్రజాస్వామిక పార్టీ, స్ట్రెట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ ఉండదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదని వెల్లడించారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలలోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు..గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ పార్లమెంట్ సభ్యుడిగా వెళ్తానని, గతంలో మంత్రిగా బాధ్యతగల వ్యక్తిగా విచారణకు వెళ్తానన్నారు. న్యాయం, చట్టాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని పునరుద్ఘాటించారు.

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు

- అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష..
- దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు..
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్ కి వేశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టుగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్‌గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.



## రాష్ట్రంలో పార్టీ పరిస్థితేమిటి?.. సర్కారుపై ప్రజల అభిప్రాయమేంటి?..
# అధిష్ఠానం ఆరా

- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నది?
- నేతలను ఆరా తీసిన నటరాజన్
- నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్
- పరిస్థితులను చక్కదిద్దాలనే ఆలోచనలో హైదరాబాద్‌కు..
- మంత్రి పదవి కోసం నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేల పయనం?

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పరిస్థితిపై ఆ పార్టీ అధిష్ఠానం ఓ అంచనాకు వచ్చినట్టున్నది. రోజు రోజుకు పరిస్థితి 'చేయి'దాటిపోతుండటంతో రాహుల్‌గాంధీ నమ్మినబంటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను అధిష్ఠానం రంగంలోకి దించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన మరుసటి రోజే ఆమె హుటాహుటిన హైదరాబాద్‌లో వాలిపోయారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం, అదే సమయంలో మహేశ్‌కుమార్‌గౌడ్ కుటుంబసభ్యులకు కూడా ప్రత్యేకంగా సమయం ఇవ్వడంతో రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి మధ్య పొసగడం లేదనే అభిప్రాయాలు మరింత బలపడ్డాయి. మంత్రి పదవులు, పీసీసీ కార్యవర్గ పదవుల పంపకంపై ఈ ఇద్దరి మధ్య భిన్నాభిప్రాయాలున్నట్టు తెలిసింది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి మూడు రోజులపాటు ఢిల్లీలో ఉన్నప్పటికీ రాహుల్‌గాంధీని కలవకుండానే హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ పరిణామాలు రాష్ట్రంలో ఏమైనా ప్రభావం చూపుతాయనే భావనో, లేక పరిస్థితులు చక్కదిద్దాలనే ఆలోచనో తెలియదు కానీ, మీనాక్షి నటరాజన్ ఆగమేఘాలపై హైదరాబాద్‌కు చేరుకున్నారు.

**సమన్వయం ఎలా ఉన్నది?**

బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న మీనాక్షి నటరాజన్.. హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్లమెంట్ నియోజకవర్గాలవారీగా సమీక్ష నిర్వహించారు. తొలిరోజు ఆదిలాబాద్, పెద్దపల్లి నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉన్నది? ప్రభుత్వం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? క్షేత్రస్థాయిలో పార్టీలో, ప్రభుత్వంలో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయి? స్థానికంగా ఏమైనా సమస్యలున్నాయా? నియోజకవర్గ నేతల మధ్య సమన్వయం ఏవిధంగా ఉన్నది? అనే అంశాలపై ఆమె ఆరా తీసినట్టు తెలిసింది. సమస్యలు ఏమీలేవన్న వారితో రెండు మూడు నిమిషాల్లోనే భేటీ ముగించగా, సమస్యలు ఉన్నాయని చెప్పినవారితో ఎక్కువ సమయం మాట్లాడినట్టు తెలిసింది. సమస్య ఏమిటి? ఎవరెవరి మధ్య ఉన్నది? దానికి పరిష్కారం ఏమిటి? అనే అంశాలపై అడిగి తెలుసుకున్నట్టు సమాచారం.

**పదవుల పంపకంపై కసరత్తు**

ఢిల్లీలో జరిగిన చర్చల్లో మంత్రి పదవులు, పీసీసీ కార్యవర్గ పదవుల పంపకం దాదాపు కొలిక్కి వచ్చినట్టేనని భావిస్తున్నారు. ఈ నెల 30న మరోసారి జరిగే భేటీలో పదవులు ఖరారయ్యే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు, కీలక నేతల అభిప్రాయాలను కూడా మీనాక్షి నటరాజన్ సేకరించినట్టు తెలిసింది. తన వద్దకు వచ్చిన వారందరినీ 'మీకు ఏ పదవి కావాలి? మీకు ఏం సమస్యలున్నాయి? అని అడిగినట్టు సమాచారం. దీనికి కొందరు ఏదైనా పర్వాలేదని చెప్పగా, మరికొందరు ఎమ్మెల్యేలు మాత్రం తమకు ఫలానా పదవి కావాలని కోరినట్టు తెలిసింది. ఈ అభిప్రాయ సేకరణ ద్వారా పదవుల తుది జాబితాను రూపొందిస్తారనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్నది.నిబంధనలకు విరుద్ధంగా మీనాక్షి సమావేశం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలతో మీనాక్షి నటరాజన్ సమావేశం నిర్వహించడం వివాదాస్పదమైంది.

పార్టీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏవిధంగా నిర్వహిస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలు, మీటింగ్‌లు క్వార్టర్స్‌లో నిర్వహించొద్దని అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండటమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే 2024 జూలై 5న అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. 'ఈ క్వార్టర్స్ కేవలం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల కోసం కేటాయించినవి. ఇందులో వారికి సంబంధించిన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కాబట్టి, వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు క్వార్టర్స్‌లో పార్టీ కార్యక్రమాలు, ప్రచారాలు, ప్రెస్‌మీట్లు వంటివి నిషేధిస్తున్నాం' అని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ, సొంత ప్రభుత్వంలో వచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మీనాక్షి నటరాజన్ దర్జాగా క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించడం గమనార్హం.

**నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేలు!**

తమకు మంత్రి పదవి ఇవ్వాలనే డిమాండ్‌పై కాంగ్రెస్ పార్టీకి చెందిన మాదిగ ఎమ్మెల్యేలు పట్టువీడటం లేదు. ఈక్రమంలోనే గురువారం ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఖర్గే అపాయింట్‌మెంట్ లభించిన వెంటనే ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ఒక పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ అసలైన మాదిగ కాదనే వాదనను వినిపిస్తున్నారు. మాదిగ ఎమ్మెల్యేలు మందుల సామేలు, లక్ష్మణ్, లక్ష్మీకాంతరావు, సత్యనారాయణ, వేముల వీరేశం బుధవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో జరిగిన భేటీలో పలు విషయాలపై ప్రస్తావించినట్టు సమాచారం.






## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై 30 న కలెక్టరేట్ వద్ద ధర్నా

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు**

**చౌటుప్పల్,మే 29(ప్రజాక్షేత్రం):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని పంతంగి గ్రామాలలోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం సైదులు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వారం వారం డబ్బులు చెల్లించకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు.పేరుకు ప్రభుత్వము రోజు కూలీ 307 రూపాయలు నిర్ణయించిన 150 నుండి 230 రూపాయలు దాటడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా కొలతలతో సంబంధం లేకుండా నిర్ణయించిన రేటు కాకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 6 కోట్ల పని దినాలు అవసరము ఉంటే మోడీ ప్రభుత్వం 3 కోట్ల పని దినాలు మంజూరు చేస్తే మరి మిగతా రోజులు కార్మికులు ఏమి పని చేయాలని సైదులు ప్రశ్నించారు.ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వము సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీలలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను,ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్,పని ప్రదేశంలో గాయపడితే చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి పని కల్పించాలని, నూతన జాబులు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడితే రోజు కూలీ కట్టి ఇవ్వాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వాచర్సును, మెట్లను గుర్తించి అర్హత కలిగిన వారందరికీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని వీటి సాధన కోసం ఈనెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు సీరిక సంజీవరెడ్డి గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంతటి అశోకు, ఫీల్డ్ అసిస్టెంట్ బోయ లలిత బోయ మధు ఎస్కే మదర్ నేరేడు మహేష్ బోయ బాల నరసింహ నక్క లింగస్వామి సిద్ధగోని శ్రీకాంత్ గుండేటి సుజిత్ బోయసాయి అంతటి జయమ్మ ఆనగంటి ఐలయ్య బీర్ల మహేష్ బోయ లక్ష్మమ్మ అంతటి విజయ తదితరులు పాల్గొన్నారు.



## పత్తిపాక రిజర్వాయర్ తో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత,ముందంజ
- గత సీజన్ బోనస్ చెల్లింపుల్లోనూ పెద్దపల్లి టాప్
- మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఉత్తమ్,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మరియు ఎమ్మెల్యేలు

**పెద్దపల్లి,మే 29(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి నియోజకవర్గంలో సాగునీటి సమస్యకు పత్తిపాక రిజర్వాయర్ తోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి మరియు వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ మరియు సహచర ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు మరియు పలు జిల్లాల కలెక్టర్లతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు సి.హెచ్ విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్ చెల్లించగా,అందులో 114కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే,59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు.ఇట్టి చెల్లింపులు రాష్ట్రములోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు.ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 నుండి 15 కిలోల చొప్పున కటింగులు పెట్టి రైతులను నిలువునా దోచుకున్నారని చెప్పారు. గతంలో కొందరు మిల్లర్లు సిఎంఆర్ పెట్టకుండా ఎగవేసిన బకాయిలను సైతం రాష్ట్ర ప్రభుత్వం రాబట్టి ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో




ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రిని కోరారు.అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు.గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు.ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు మరియు కలెక్టర్లు మరియు పలు శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (టీజేఎఫ్) 25 వసంతాల రజతోత్సవ సంబురాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద

**కుత్బుల్లాపూర్,మే 29(ప్రజాక్షేత్రం):** కుత్బుల్లాపూర్ లోని మున్సిపల్ కార్యాలయం సర్కిల్ వద్ద ఈనెల 31వ తేదీన నగరంలోని నెక్లెస్ రోడ్డు లో నిర్వహించనున్న టీజేఎఫ్ 25 వసంతాల సంబురాలను బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన టిజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ సంబురాలను నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మహంకాళి, పలువురు విలేకరులు,జగన్, విజయ్ శేఖర్ గౌడ్,రషీదా మహమ్మద్ రఫీ,మంత్రి సత్య నారాయణ,సురేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ ను కలిసిన సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ.

**సుల్తానాబాద్,మే 29(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ బషీరుద్దీన్ ను గురువారం తహసిల్దార్ కార్యాలయంలో సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట మియాపూర్ మాజీ ఎంపీటీసీ ఫకీర్ యాదవ్,గట్టేపల్లి మాజీ ఎంపీటీసీ శీలం శంకర్,కర్రె కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట,మే 29(ప్రజాక్షేత్రం):** బుధరావుపేట గ్రామకాంగ్రెస్పార్టీఆధ్వర్యంలోఎమ్మెల్యేదొంతిమాధవ రెడ్డిసహకారంతోసీఎంరిలీఫ్ఫండ్చెక్కులబ్ధిదారుడు కలకొండ శ్రీనివాస్ పేరుమీద రాగ వారి కుమారులు కలకొండ సతీష్,రమేష్ లకు..2 రెండు లక్షల వరకు ఖర్చు కాగా ప్రభుత్వం చే వచ్చిన చెక్కులు68000 రూపాయల విలువగల చెక్కులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,బుధరావు పేట మాజీ ఎంపీటీసీ బిక్కి లింగమ్మ, మురళి గ్రామపార్టీ అధ్యక్షుడు ఎస్.కె,లాల్ సాహెబ్ ఎన్ ఎస్ యు ఐ ఖానాపూర్ మండల్ ఉపాధ్యక్షుడు నరబోయిన మహేష్,సీనియర్ నాయకులు చాంద్ పాషా ఖమ్మం జానీ మారగని లింగయ్య ,సోమ దామోదర్,చెడిపాక యాకయ్య,షరీఫ్,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలి

- నిరంతరం నిఘా ఉంచాలి
- కామారెడ్డి ఎస్పీ పనితీరును అభినందన డిజీపీ జితేందర్

**కామారెడ్డి ప్రతినిధి, మే 29(ప్రజాక్షేత్రం):** ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలని, నేరాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంచాలని డీజీపీ జితేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం కామారెడ్డి లో పర్యటించారు. కామారెడ్డి, నిజామాబాద్ పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన తర్వాత జిల్లాల పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు జిల్లా పోలీసులు ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు. డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ డివిసనల్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి వారి ఏరియాలో జరుగుతున్న నేరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి నేరాల నివారణకు చేపట్టిన చర్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం అని స్పష్టం చేశారు. ప్రజలలో వారు సురక్షితంగా ఉన్నామనే భావన కలిగేలా పోలీసింగ్ జరగాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండటం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా నేరాలుకూడా తగ్గించవచ్చు అని తెలిపారు. అదే విధముగా ప్రతీ కేసులో సమర్థవంతమైన నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల నమ్మకాన్ని పెంపొందిచవచ్చని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ, రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు, ట్రాఫిక్ నియమాల పై సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని కొనియాడారు. ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారంతో నేరాలను ప్రివెంటివ్ చేయాలని, తరచూ ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారే మరలా నేరాలు చేస్తున్నారని వారి పై నిరంతర నిఘా ఉండాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మల్టీ జోన్ 1 ఐజిపి, జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి గారు, అదనపు ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డిఎస్పిలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.





## మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ,మే 29(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన పరమపదించారు, పార్థీవదేహాన్ని కి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఆర్థోపెడిక్ సీనియర్ వైద్యుడికి అరుదైన గౌరవం




**విశాఖపట్నం,మే 29(ప్రజాక్షేత్రం):** తాను సమర్పించిన 3 శాస్త్రీయ పరిశోధక కథనాలు ఈ ఏడాది సెప్టెంబర్లో స్పెయిన్ దేశం మాడ్రిడ్లో జరగనున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రామాటాలజీ ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ సమావేశాల్లో ప్రదర్శనకు ఆమోదించారని నగరంలోని అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ తెలిపారు. ఎస్ఐసిఒటి ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్లో ప్రెజెంటేషన్ కోసం వీటిని ఆమోదించడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానన్నారు.ఈ శాస్త్రీయ కథనాల్లో తాను మన రాష్ట్రంలోనే మొదటి సారిగా చేసిన అరుదైన,వినూత్న శస్త్రచికిత్సలు ఉన్నాయన్నారు.వాటిలో భుజం స్నాయువు చీలిక కోసం రీ జెనెటిన్ బయో ఇంప్లాంట్, మోకాలి పాక్షిక ఎసిఎల్ (యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్) చీలిక కోసం ఆర్ఎఫ్టిఎస్ (రేడియోఫ్రీక్వెన్సీ థర్మల్ ష్రింకేజ్) ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు మరియు మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ కోసం బిఎంఎసి (బోన్ మ్యారో ఆస్పిరేట్ కాన్సంట్రేట్) ఇంజెక్షన్లు చేయించుకున్న రోగులు ఉన్నారని చెప్పారు. ఈ ఆధునిక చికిత్సలు చేయించుకున్న రోగులు వేగంగా,బాగా కోలుకుని అదే రోజు డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు.

## అమెరిక పర్యటనలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

**నర్సంపేట,మే 29(ప్రజాక్షేత్రం):** జూన్ 1న అమెరికాలోని డల్లస్ నగరంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ కోసం అమెరికాలో పర్యటిస్తు సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తున్నా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి... గురువారం రోజు టెక్సస్ రాష్ట్ర రాజధాని హుస్టన్ నగరానికి సమీపంలో ఉన్న అంతర్జాతీయ నాసా (NASA) పరిశోధన కేంద్రాన్ని మరియు ఎలెన్ మాస్క్ కు సంబంధించిన (SPACE X) స్పేస్ ఎక్స్ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు

A&M అగ్రికల్చర్ అండ్ ఫామ్ మేకనైజేషన్ యూనివర్సిటీ వ్యవసాయ పరిశోధన యూనివర్సిటీని సందర్శించారు , అనంతరం వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో మాట్లాడారు..ఆధునిక వ్యవసాయం నూతన వ్యవసాయ పద్ధతులను, వ్యవసాయ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు హుస్టన్ నగరంలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ హుస్టన్ ను సందర్శించి హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్ HR&D లో లేటెస్ట్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పై అడిగి తెలుసుకున్నారు...




WWW.PRAJAKSHETRAM.IN



# జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన

- రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడంపై నిరసన
- ఏపీలో జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- విశాఖలో రాష్ట్రకార్యవర్గం సమావేశం లో కీలక నిర్ణయాలు

**ఆంధ్ర యూనివర్సిటీ,మే 29(ప్రజాక్షేత్రం):**దేశ వ్యాప్తముగా జర్నలిస్టులకు సంబంధించిన రెండు కీలక చట్టాలను కేంద్రం రద్దు చేయడం పట్ల నిరసిస్తూ జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.. వెంకటరావు ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ప్రకటించారు.గురువారం ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ కేంద్రం తాజాగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని అందులో రెండు జర్నలిస్టులకు సంబంధించినవి ఉన్నాయన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955,వేతనాల చెల్లింపులు చట్టం 1958 రద్దు చేసిన వాటిలో ఉన్నాయన్నారు. వీటిని తక్షణమే పునరుద్ధరించాలని జూన్ 9 న నిర్వహించే జాతీయ కార్మిక సంఘాలు ఆందోళనలో జర్నలిస్టులు కూడా పాల్గొనాలని వీరు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన తప్పదని రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటరావు, జి. ఆంజనేయులు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న నేటికి అక్రిడేషన్ లు కొత్తవి మంజూరు చేయలేదన్నారు అలాగే ప్రభుత్వాలు మారినప్పటికీ జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు సైతం నోచుకోలేదన్నారు. 11రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ పథకం అమలు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,ప్రమాద బీమా పునరుద్ధరించాలని ఇలా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు వీరు చెప్పారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు నివేదిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడులు నిరోధానికి ప్రత్యేక చట్టం చేయాలని అలాగే జర్నలిస్టులకు పత్రిక స్వేచ్ఛ కల్పించాలని తీర్మానములు చేసారు.ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్,బ్రాడ్ కాస్ట్ కు సంబందించిన నూతన వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. సమావేశం లో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖ వేదికగా త్వరలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ కార్యవర్గం తమ వంతు కృషి చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ఎన్ ఎ జే సెక్రటరీ జనరల్ ఎం కొండయ్య,జెండర్ ఈక్విటీ కౌన్సిల్ చైర్మన్ కే మంజరి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షులు జగన్ మోహన్, కె. శ్రీనివాస్ రావు,వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కార్యకర్త కుమార్తె ఫీజుకు వాసుపల్లి రూ.12 వేలు ఆర్థికసాయం

- రాష్ట్రంలో కుంటిపడిన విద్యా, వైద్యం పథకాలు
- చంద్రబాబుకు సీఎంగా కొనసాగే అర్హత లేదు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం, మే29(ప్రజాక్షేత్రం):** విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రదాతగా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం కార్యకర్త కుమార్తెకు రూ.12 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి సమక్షంలో గురువారం ఆ వార్డు బూతు ప్రెసిడెంట్ అంబటి అప్పలరాజు కుమార్తె స్రవంతి ఇంటర్లో చేరేందుకు రూ.12 వేలు ఫీజును తన సొంత నిధులిచ్చి ప్రోత్సహించారు. ప్రజలే కాదు కార్యకర్తలు కూడా దేవుళ్ళుగా భావిస్తూ ఓ పక్క పార్టీ బలోపేతం తో పాటు తన సేవ ను విస్తృతం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశంసలుఅందుకుంటున్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలియాజేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి, తనయుడు జగన్మోహన్ రెడ్డి, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యాన్ని పేదలకు అందించారన్నారు.ఈ రెండు కల్పిస్తే ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధించవచ్చునన్నారు.కానీ ముఖ్యమంత్రిగా అందలం ఎక్కిన చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను,విద్యార్థుల్ని మోసం చేస్తే వారి తిరుగుబాటును కూటమి తట్టుకోలేదని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని జనసేన పవన్ కళ్యాణ్ కానీ బిజెపి కానీ అదరోహించాలన్నారు.ప్రజా సంక్షేమ పాలన,అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి నీ చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అవినీతిరహతంగా ప్రజల ఖాతాల్లో చేరవేసిన ఘనత జగనన్నదేనన్నారు. కానీ చంద్రబాబు కేవలం తన వర్గం చౌదరీలకు మాత్రమే బలోపేతం చేసే భ్రమరావతి నిర్మాణంలో మునిగిపోయారన్నారు. ఇక పేదలకు ఇచ్చిన హామీలు కానీ, రాష్ట్ర అభివృద్ధి వదిలి రెడ్ బుక్కు రాజ్యాంగం నడుపుతున్న నారా లోకేష్ ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి వర్గంపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు.ప్రజలు ఒక సంవత్సరం పాలనలోనే విసుగిపోయారని,వచ్చే వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల భరత్,ఎర్నిమాంబ టెంపుల్ చైర్మన్ లండా రమణ,వైసీపీ సీనియర్ నాయకుడు లింగం శ్రీను,సౌత్ చేనేత విభాగం అధ్యక్షరాలు కాకి పద్మ, 35వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి,39 వార్డు & బూత్ కమిటీ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్,30వ వార్డ్ ఇంచార్జ్ దశమంతుల చిన్ని, దూడ అప్పారావు,సూరడా లక్ష్మణ్ రావు, వాసుపల్లి రాజు, చింతకాయల వాసు,గనగళ్ళ రామరాజు,చింతకాయల వాసు,చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.







# జెండా మోసినోళ్లకు అన్యాయం జరగదు..

- కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం
- సిందూర్ ఆపరేషన్ ను నిలిపివేయడం సిగ్గు చేటు
- కేసీఆర్ పాలనంతా కమీషన్ల పాలన
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- జిల్లా ఇన్ ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.

**కామారెడ్డి ప్రతినిధి, మే 29 (ప్రజాక్షేత్రం)**

పిసిసి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. జిల్లా ఇన్చార్జ్ అబ్జర్వేర్ లు. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ...ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును మోడీ తీసేశాడన్నారు. అమెరికా ఆదేశించిందని మన ఆడబిడ్డల సింధూరాన్నీ తుడిచిన వారినీ ఆపరేషన్ సింధూర్ తో బుద్ధి చెప్పకుండా మధ్యలో నిలిపేశాడన్నారు. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని సూచించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతామన్నారు. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలన్నారు. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యమని తెలిపారు. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుందన్నారు. ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తామని చెప్పారు. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయన్నారు. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరని అన్నారు అందుకే రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలని కావున మనలో మనం కలిసి ఉండాలని తెలిపారు. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తామన్నారు. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయన్నారు.

**ఈ సందర్భంగా ప్రభుత్వ సలాహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ..**

అభివృద్ధి చేయడంలో పోటీపడాలే తప్ప అడ్డుకోవడంలో కాదని కామారెడ్డి అభివృద్ధికి ముందుండి కలిసి రావాలి తప్ప అడ్డు కోవడానికి ముందు కాద అని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలు మనల్ని నాయకులుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్పా పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. బీజేపీ రాష్టానికి చేసిందేమీ లేదన్నారు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదన్నారు. పెహల్ గావ్ లో ఉగ్రవాదులు దాడీ చేసి అమాయకులను పొట్టన పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఎలాంటి చర్యతీసుకున్న కేంద్రానికి అండగా ఉంటామని మా అధిష్ఠానం మద్దతు తెలిపిందని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేసాడని కాల్పులు విరమించి వెనక్కి తగ్గి మా సైనికుల ఆత్మస్థైర్యని దెబ్బ తీశారని 1971 అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పరాయి దేశాలు మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని ఎవరికి తలొగ్గకుండా యుద్ధం చేసి 95వేల పాక్ సైనికులను బందీ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఇందిరా గాంధీది అన్నారు.ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలని చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకి వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వనపర్తి లోని పెబ్బేరు, పానగల్ రోడ్ల విస్తరణ ప్రారంభించండి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం ):**వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్డు విస్తరణ పై సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టిడిఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి. ఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ మెయిన్ సి సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మేల్యే కాలే యాదయ్య మరియు పలువురికి ధన్యవాదాలు**
**న్యాయవాది ఎర్రోళ్ల ఆనంద రావ్**



**శంకర్ పల్లి, మే 29(ప్రజాక్షేత్రం):**ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న సింగపూర్ మెయిన్ సి సి రోడ్, శాఖర వాగు నుండి మూల మలుపు వరకు నిర్మించేందుకు ఎమ్మెల్యే కాలే యాదయ్య, శంకర్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్, 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ మడపతి చంద్ర మౌళి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది ఎర్రోళ్ల ఆనంద రావ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి వెంకట్ రాంరెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మండల పిఏసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మండల నాయకులు బొల్లారం వెంకటరెడ్డి, (ప్రొద్దుటూరు) రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, మహాలింగాపూర్ సింగపూర్ మాజీ సర్పంచులు ఎల్ ప్రభాకర్ రెడ్డి,ఎం వితలయ్య, లచయ్య మాజీ ఎంపీటీసీ ఆర్ మహేందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్ శ్రీధర్ రెడ్డి, భీర్ల పాండు, ఎస్ దేవేందర్ రెడ్డి, చెండిప్ప దయాకర్ రెడ్డి మర్రి రాంరెడ్డి, ఆర్ వెంకట్ రెడీ, సత్యం రెడ్డి, ఎర్రోళ్ల యాదగిరి, కటికే యాదయ్య, సెరిగూడెం వెంకట్, మణికంత, పప్పి, రాజు, రాజేశ్వార్ గౌడ్ శేఖర్, బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, నవోదయ యువజన సంఘం, స్నేహ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# 66వ వార్డులో వీధి దీపాల ఏర్పాటు పై పర్యటన చేసిన..వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్...

**వీధి దీపాల సమస్య లేకుండా 66వ వార్డును తీర్చుదిద్దుతామని ఇమ్రాన్ హామీ**

**గాజువాక,మే 29(ప్రజాక్షేత్రం):** జీవీఎంసీ 66వ వార్డులో వీధి దీపాల ఏర్పాటు పై మహ్మద్ ఇమ్రాన్ నేడు అధికారులతో కలిసి వార్డులో సుడిగాలి పర్యటన చేశారు.ఈ మేరకు నేడు జీవీఎంసీ 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ వార్డు పరిధిలో ఉన్న బీసీ రోడ్డు,సీతారాం నగర్,ఇందిరా కాలనీ,నవాబ్ నగర్,కైలాష్ నగర్ ,కణితిరోడ్డు,అజీమాబాద్ ప్రాంతంలో వీదిపాలు వెలగడం లేదని గతంలో వచ్చిన ఫిర్యాదు పై గురువారం అధికారులతో విస్తృత పర్యటన చేశారు.జీవీఎంసీ ఎలక్ట్రికల్,సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పర్యటన చేసి వీధి దీపాల సమస్యకు పరిష్కారం చూపారు.పలుచోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదని వీటి వల్ల చిల్లర దొంగతనాలు,ఆకతాయిలు ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని,వృద్ధులు,వికలాంగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు అందిందని ఫిర్యాదు పై అధికారులతో సంప్రదించి ఈరోజు ఉదయం పలుచోట్ల విద్యుత్ దీపాలు మరమ్మత్తులు చేయడం జరిగిందని, మరికొన్ని చోట్ల నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ తెలిపారు.66వ వార్డులో విద్యుత్ దీపాల సమస్య అనేది లేకుండా చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా వార్డులో వీధి దీపాలు వెలగక ఏ ప్రాంతంలోనైనా ఇబ్బంది నెలకొంటే తక్షణమే తనకు సమాచారం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు,షఫీ భాయ్,కుప్పిలి సత్యనారాయణ,ఖాజా,ఎలక్ట్రికల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆయన మండిపడ్డారు. విద్యార్థులే టాయిలెట్లు శుభ్రం చేసుకోవాలి..వాళ్ల వంటలు వాళ్లే చేసుకోవాలన్న అలుగు వర్షిణి వ్యాఖ్యలను కూడా ఆర్ఎస్పీ తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి గారు.. మీరే మంత్రిగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఒక ఐఏఎస్ అధికారి డా. అలుగు వర్షిణి.. దళిత విద్యార్థులు సంపన్న వర్గాల నుండి రాలేదు కావున హాస్టల్స్‌లో వారి టాయిలెట్స్ వాళ్లే శుభ్రం చేసుకోవాలి, వాళ్ల వంటలు వాళ్ళే చేసుకోవాలి, ఇందులో తప్పేముంది అని బహిరంగంగా హుకుం ఇచ్చారు. దీన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులను బయటకు గెంటేయండి అని చెబుతున్నారు. ఈ లాంటి ‘మంచి’ అలవాట్లు విద్యార్థులకు భవిష్యత్‌లో చాలా బాగా పనికొస్తాయని వారు గట్టిగా సమర్థించుకుంటున్నారు కూడా. పైగా దీన్ని రాజకీయం కూడా చేయొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు. మీ ఆదేశాలు లేకుండా ఏ అధికారి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోరు. తరతరాలుగా మా టాయిలెట్లు మేం కడుక్కుంటూనే ఈ నిచ్చెనమెట్ల సమాజం టాయిలెట్లు కూడా మేమే కడుగుతున్నాం. అయినా ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా? మీ పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అమలు చేయాలని మీ అధికారులకు చెప్పండి. అలాగే ముఖ్యమంత్రిగా, సంక్షేమ మంత్రిగా, సంపన్న వర్గాల ప్రతినిధిగా మీరు




కూడా మీ టాయిలెట్ ఈ రోజు నుండే కడుక్కోండి, మీ మంత్రులతో, అధికారులతో కడిగించండి, గాంధీ భవన్‌లో మీ సహచరులతో కడిగించండి. ప్రతి రోజూ ఆ ఫోటోలను వీడియోలను తెలంగాణ ప్రజలతో షేర్ చేసుకోండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. రేవంత్ రెడ్డి గారి బంగళాకు ఈ రోజు నుండి పోవడం మానేయాలని హౌస్ కీపింగ్ సోదరులకు మనవి. ప్రతిరోజూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తూట్లుపొడుస్తున్నా, నిలదీయకుండా నిస్సిగ్గుగా అందులో బానిసలుగా కొనసాగుతున్న మా ఎస్సీ ఎస్టీ సోదరులు మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహకు ఈ పోస్టు అంకితం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. జై భీం.. జై తెలంగాణ.. అని ఆర్ఎస్పీ నినదించారు.

# పెద్ద ప్యాకేజీ దొరికితే మా నేతలు బీఆర్ఎస్‌లో కలిసిపోతారు

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- బీజేపీ అభ్యర్థులు ఎక్కడ నుంచి పోటీ చేయాలో వాళ్లే డిసైడ్ చేస్తారని వ్యాఖ్య
- ఇతర పార్టీలతో మా నేతల కుమ్మక్కుతోనే పార్టీ నష్టపోయిందని వెల్లడి

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ద రికార్డులో ఎమ్మెల్సీ కవిత మాట్లాడింది నిజమేనని తాను నమ్ముతున్నానని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరికితే తమ పార్టీ పెద్ద నేతలు కూడా బీఆర్ఎస్‌తో కలిసిపోతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఏ బీజేపీ అభ్యర్థి ఎక్కడి నుంచి నిలబడాలనేది వాళ్లే నిర్ణయిస్తారని అన్నారు.

**నోరు మూసుకొని కూర్చుంటున్నారు**

గతంలో ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడో రావాలని, ఇప్పటివరకు ఎందుకు బీజేపీ గవర్నమెంట్ రాలేదో ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ తమ నేతలు కుమ్మక్కైపోయారని విమర్శించారు. అందువల్లే బీజేపీకి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, నాయకుడికి ఈ విషయం తెలుసు కానీ ఎవరూ చెబితే వాళ్లు సస్పెండ్ అయిపోతారన్నారు. అందుకోసం కార్యకర్తలు గానీ నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ, ఈటల రాజేందర్‌కు నోటీసులపై ఎవ్వరూ నోరు జారొద్దని కిషన్ రెడ్డి హెచ్చరించిన మరుసటి రోజే రాజాసింగ్ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాల్లో రాజాసింగ్ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ నడుస్తోంది.


**టెర్రరిస్టుల వెనుక ఎంఐఎంకు చెందిన అడ్వకేట్ ఉన్నారు**

ఎన్ఐఏ ఆఫీసర్లు అరెస్టు చేసిన టెర్రరిస్టుల వెనుక ఎంఐఎంకు చెందిన అడ్వకేట్ ఉన్నారని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. టెర్రరిస్టులకు ఫిజికల్‌గా, ఫైనాన్షియల్‌గా కూడా ఎంఐఎంనే సపోర్టు చేస్తోందని అన్నారు. ఏపీ, తెలంగాణలో ఇంకెంతమంది సమీర్, సిరాజ్‌లు ఉన్నారో ఇన్వెస్టిగేషన్ చేసే పోలీసులు తేల్చాలని తెలిపారు. టెర్రరిస్టులు టార్గెట్ చేశారో వారికి ఫోన్ చేసి అలర్ట్ చేయాలని అన్నారు. గతంలో గోకుల్ చాట్, సాయిబాబా ఆలయం, లుంబినీ పార్కు వద్ద బాంబు పేలుళ్లకు బలైంది పేద ప్రజలనేనని రాజాసింగ్ తెలిపారు.



# సర్పంచి కుర్చీలో కుక్క... వీడియో వైరల్!

- నిర్మల్ జిల్లా ధర్మాజీపేటలో విచిత్ర సంఘటన
- గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఖాళీగా సర్పంచ్ కుర్చీ
- సర్పంచ్ లేని కుర్చీలో కూర్చున్న ఓ కుక్క
- గ్రామస్తుల కార్యక్రమం ద్వారా వెలుగులోకి వచ్చిన దృశ్యం
- సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్
- ఖాళీ కుర్చీలను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



**నిర్మల్ మే 29(ప్రజాక్షేత్రం):** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలో సర్పంచ్ పదవి ఖాళీగా ఉండటంతో, ఆ కుర్చీలో ఓ శునకం కూర్చున్న దృశ్యం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటన, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వ జాప్యంపై ప్రజల అసంతృప్తికి అద్దం పడుతోంది. వివరాల్లోకి వెళితే, ధర్మాజీపేట గ్రామస్తులు పంచాయతీ కార్యాలయంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, గ్రామానికి సర్పంచ్ లేకపోవడంతో ఆయన కూర్చోవాల్సిన కుర్చీ ఖాళీగా ఉంది. ఆ సమయంలో ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు గానీ, ఓ కుక్క వచ్చి ఆ ఖాళీ కుర్చీలో దర్జాగా కూర్చుంది. ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. కొందరు దీన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ఘటనతో గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఎంతకాలంగా ఖాళీగా ఉన్నాయో అర్థమవుతోందని ప్రజలు వాపోతున్నారు. "సర్పంచ్ కుర్చీలు ఖాళీగా ఉండి ఇలా కుక్కలు కూర్చునే పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి" అని పలువురు గ్రామస్తులు, స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనను ఉటంకిస్తూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి, స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఖాళీ కుర్చీలో కుక్క కూర్చున్న ఈ సంఘటన, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమంటూ సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి, తక్షణమే సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగు గంటల్లోనే 'హరి హర వీరమల్లు' డబ్బింగ్ పూర్తి చేసిన పవన్

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ''హరి హర వీర మల్లు'' చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో భాగంగా పవన్ కళ్యాణ్ తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు నిర్మాతలు ప్రకటించారు. బిజీగా ఉన్నప్పటికీ ఆయన రాత్రి 10 గంటలకు డబ్బింగ్ ప్రారంభించి నాలుగు గంటల్లోనే పూర్తి చేశారని నిర్మాతలు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా అభిమానులతో పంచుకున్నారు. "పవర్ స్టార్మ్ కోసం సిద్ధంగా ఉండండి. జూన్ 12న థియేటర్లలో కలుద్దాం" అంటూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం 'హరి హర వీర మల్లు: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' జూన్ 12న విడుదలవుతోంది. పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరా ఫతేహి, విక్రమ్‌జీత్, జిషు సేన్‌గుప్తా, సునీల్, నాసర్, కబీర్ సింగ్, సుబ్బరాజు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత



ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. హరి హర వీర మల్లు నుంచి ఇప్పటికే పాటలు విడుదలయ్యాయి. బుధవారం విడుదలైన తాజా ట్రాక్ "తార తార నా కళ్ళు... వెన్నెల పూత నా ఒళ్లు" కూడా శ్రోతల నుండి బలమైన ప్రశంసలను అందుకుంది. 'హరి హర వీర మల్లు' సాంగ్స్ యూట్యూబ్ లో హల్ చల్ చేస్తున్నాయి.

# సొంత పార్టీ వాళ్లే ఎంపీగా ఓడించారు

- నాకు కేసీఆర్ మాత్రమే నాయకుడు కవిత సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్‌కు నోటీసులిచ్చినా నేతలు స్పందించలేదని ఆవేదన
- పార్టీలో కోవర్టులున్నారని, తన ఫీడ్‌బ్యాక్ లీక్ చేశారని ఆరోపణ
- సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేయిస్తున్నారని విమర్శ

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంత పార్టీ నేతల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూనే, తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, తనకు ఎదురైన అనుభవాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**నా ఫీడ్‌బ్యాక్‌ను లీక్ చేశారు**

పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు. పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. "నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. "ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?" అని ఆమె నిలదీశారు.

**కుట్రపూరితంగా నన్ను ఓడించారు**

గతంలో జరిగిన కొన్ని కీలక పరిణామాలను కూడా కవిత ప్రస్తావించారు. లిక్కర్ కేసు వ్యవహారం తెరపైకి వచ్చినప్పుడు తాను పదవికి రాజీనామా చేస్తానని చెప్పగా, కేసీఆర్ వద్దని వారించారని తెలిపారు. అంతేకాకుండా, తాను ఎంపీగా పోటీ చేసిన సమయంలో పార్టీలోనే కొందరు కుట్రపూరితంగా తనను ఓడించారని



సంచలన ఆరోపణ చేశారు. కేసీఆర్ నాయకత్వంపై తనకు పూర్తి నమ్మకం ఉందని కవిత స్పష్టం చేశారు. "కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు" అని ఆమె దృఢంగా ప్రకటించారు.

**బీజేపీలో కలపాలని చూస్తున్నారు**

బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలని కొంతమంది చూస్తున్నారని కవిత ఆరోపించారు. బీజేపీలో విలీనం చేయవద్దని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పానని ఆమె తెలిపారు. తన లేఖను ఎవరు బయటపెట్టారో చెప్పమంటే తనపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్

**నేషనల్ బ్యూరో మే 29(ప్రజాక్షేత్రం):**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా పేరుతో ఉన్న మరో మావోయిస్టు నేత హిడ్మాను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. ఆయన ఒరిస్సాలోని కోరాపుట్‌లో ఉండగా అరెస్టు చేశారు. అరెస్టయిన హిడ్మా నుంచి ఒక ఎకె47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జరిగిన ఒక ప్రత్యేక ఆపరేషన్‌లో హార్డ్‌కోర్ మావోయిస్ట్ హిడ్మా అలియాస్ మోహన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌వర్మ వెల్లడించారు. బైపారీ గుడా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెటగుడా గ్రామం సమీపంలోని దట్టమైన అడవిలో హిడ్మాను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పెటగుడా సమీపంలోని అడవిలో సిపిఐ(మావోయిస్ట్) క్యాడర్‌ల కదలికల గురించి ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా, కోరాపుట్ జిల్లా పోలీసులు, జిల్లా స్వచ్ఛంద బలగం (డివిఎఫ్) సంయుక్తంగా ఒక ప్రత్యేక ఆపరేషన్ ను ప్రారంభించాయి. ఈ ఆపరేషన్‌లో డివిఎఫ్ బృందం ఒక కొండపై మావోయిస్టుల బృందం క్యాంప్‌లో ఉన్నట్లు గుర్తించిందన్నారు. మావోయిస్టులు డివిఎఫ్ బృందంపై కాల్పులు జరపడంతో, స్వీయ రక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపారన్నారు. ఈ సందర్భంలో మావోయిస్టులు అడవిలోకి పారిపోయారని తెలిపారు, కానీ హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునే ప్రయత్నంలో పట్టుబడ్డాడన్నారు. హిడ్మా ఒడిశాతో సహా ఈ ప్రాంతంలో ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని పోలీసులు వెల్లడించారు. అతను ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఎపి సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్ట్ కార్యకలాపాలకు కీలక వ్యక్తిగా ఉన్నాడు. ఈ అరెస్టు లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం నిర్మూలనలో ఒక ప్రధాన విజయంగా భావిస్తున్నారు. తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జరిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం
- జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి, రాజీవ్ యువ వికాస్, ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం సేకరణ తదితర పథకాలపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలోని వీసీ హాల్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తదితర కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. యాసంగి లో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాస్ తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్ లో ఇబ్బందులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రాజీవ్ యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రమణలకు గురైతే విలువైన భూములను కాపాడాలని మంత్రి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 4 వేల 84 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్పటికే పూర్తయిందని వచ్చే వారంలో పదివేల ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కాలే యాదయ్య, ఆర్కెపూడి గాంధీ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మే 31 తేదీన ఛలో వరంగల్

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ**

**శంకర్ పల్లి మే 29(ప్రజాక్షేత్రం):** ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల కార్యకర్తల ఆధ్వర్యంలో చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అతిథిగృహంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి జాతి కోసం ఉద్యమ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగినది. ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమంలో సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి. ఈనెల 27వ తేదీన ఢిల్లీలో మందకృష్ణ మాదిగ అత్యున్నత అవార్డు పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని 31వ తేదీన వరంగల్‌కు చేరుకుంటారు. కావున యావత్ మాదిగ జాతి మొత్తం జాతి మహాత్ముడైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలుకుదాం ర్యాలీ విజయవంతం చేయడానికి రంగారెడ్డి జిల్లా లోని నియోజ కవర్గంలో ప్రతి గ్రామం నుండి వాహనలా జన సమీకరణతో 31 తేదీన చలో వరంగల్ కు ప్రతి గ్రామం మండలం, నియోజకవర్గాల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.



# అంగన్ వాడీ టీచర్లకు, హెల్పర్లకు శుభవార్త

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలుచేయనున్నది. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రయోజనాలను రెట్టింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతిపాదించిన ఫైలును ఆర్థిక శాఖ ఆమోదించింది. త్వరలో ప్రభుత్వ ఉత్తర్వులు జారీకానున్నాయి. ఇకపై పదవీ విరమణ పొందే అంగన్ వాడి టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయల చొప్పున పదవీ విమరణ ప్రయోజనాలు అందనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 37,580 పైగా అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా, ప్రతి సెంటర్‌కు ఒక టీచర్, ఒక హెల్పర్ పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 వేల మంది సిబ్బంది అంగన్ వాడీ వ్యవస్థలో పనిచేస్తున్నారు. ప్రతి ఏటా సగటున ఏడువేల మంది పదవీ విరమణ పొందుతున్నారు. అంగన్ వాడీ వ్యవస్థలో పనిచేస్తున్న వారి పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లుగా ఉంది. ఇప్పటి వరకు అంగన్ వాడీ టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు యాభై వేల రూపాయలు మాత్రమే పదవీ విరమణ ప్రయోజనంగా లభిస్తోంది.



# శంకర్ పల్లి లో భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం

**దీంతో పట్టణంలోని రోడ్లన్ని జలమయంగా మారాయి.**

**శంకర్ పల్లి, మే 29(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయంగా మారాయి. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షకాలం ప్రారంభంలోనే రుతుపవనాల రాకతో వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి శంకర్ పల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వర్షాలు కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెతో వర్షం కురిస్తే వ్యవసాయ పంటలు సాగు చేయడానికి మంచి అవకాశమని పలువురు రైతులు వివరిస్తున్నారు. వర్షాలు సంపూర్ణంగా కురిస్తే వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పలువురు రైతులు తెలిపారు.





## యాదవ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపీ చామల

**చేర్యాల, మే 29 (ప్రజాక్షేత్రం)**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన యాదవ సంఘ భవనాన్ని గురువారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, అకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అందే నాని,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అనుముల రాజశేఖర్ రెడ్డి, ఆకునూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత బాలరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలుగల రఘువీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, సందబోయిన వెంకటేష్, శిగుళ్ల బిరయ్య, కొమురయ్య, అనంతరం కుర్మ సంఘం నాయకులు నూతనంగా నిర్మిస్తున్న కురుమ భవనాన్ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కురుమ, యాదవ సంఘం నాయకులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ప్రశాంత్ రెడ్డిలను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## యువత స్వయం ఉపాధి రాణించాలి



**సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్**


ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం :జగదేవపూర్ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజాక్ ఏర్పాటు చేసిన క్వాలిటీ బేకరీ షాప్ ను మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదానంతరం షాప్ యజమాని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించాలని అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య మండల యూత్ వైస్ ప్రసిడెంట్ దండే భాస్కర్ మచ్చ గణేష్ కొంపల్లి మహేష్ ఎండీ మునీర్ బాలకృష్ణ బుద్ధ సత్యం శ్రీనివాస్ రెడ్డి యూసుఫ్ హాజి మజీద్ బాబు భాయ్ రజాక్ ముని బాయ్ సుబ్రహ్మణ్యం జాకీర్య సోహెబ్ వల్లాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి గజ్వేల్ నూతన పట్టణ కమిటీ నియామకం

**గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్..**

ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి **మే 29** భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ నూతన కమిటీని బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గార్ల ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ కమిటీ ని నియమించినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు తెలిపారు.ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమనిబంధనలు పాటించాలని రాబోయే స్థానిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త, ప్రతీ పదాధికారి పనిచేయాలని క్రమశిక్షణతో పార్టీకి చేయాలని కమిటీ సభ్యుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా గజ్వేల్ కు చెందిన మైస విజయ్, ప్రజ్ఞాపూర్ కు చెందిన వడ్డేపల్లి ప్రసాద్, గజ్వేల్ కు చెందిన మహిళ నాయకురాలు చిన్నోజి నీరజ, సంగుపల్లి కి చెందిన సంగెం కరుణాకర్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన నాయని సందీప్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ చెందిన మాడ్గురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ బిజెపి కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన కొన్నే రాజశేఖర్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ కు చెందిన తలారి రాజు ముదిరాజ్, గజ్వేల్ కు చెందిన చిక్కుడు ప్రసాద్, క్యాసారం కు చెందిన పంజాల శివకుమార్ గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారిగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్టుకు చెందిన లింగంపల్లి హరికుమార్ మరియు బిజెపి గజ్వేల్ పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంటి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, నాగులపల్లి పవన్ కుమార్, ధ్దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్, 35 మంది సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తున్నాం అని ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.








## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసే ప్రభుత్వం.

**సిద్ధిపేట, మే 29(ప్రజాక్షేత్రం)::**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఈరోజు డిసిసి అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసం చేర్యాలలో కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ గురువన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో గురువన్నపేట గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు 2 లక్షల 36 వేల రూపాయల చెక్కులు పంపిణీ కీసరి స్వామి 81000 బ్రాహ్మండ్లపల్లి రమేష్ 60000ఏదుల మల్లయ్య 60000బుడిగె యాదగిరి 35000రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఖర్చయిన డబ్బులు సీఎం సహాయ నిధి ద్వారా రావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసే ప్రభుత్వం అని చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీమతి శ్రీ కొండా సురేఖ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కీ మంజూరికి సహకరించిన మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దండు రమేష్ బుడిగె ఐలేని బుడిగె అశోక్ బుడిగె బిక్షపతి బచ్చల కొండల్ తుక్కోజి సుధాకర్ బుడిగె సుమన్ బుడిగె అనిల్ బుడిగె నరసింహులు పాల్గొన్నారు



## రాఘవ డాన్స్ అకాడమీ ఏసిపి కి ఆహ్వానం!!

**సిద్ధిపేట, మే 29(ప్రజాక్షేత్రం):** గత 20 సంవత్సరాలుగా రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ వేసవిలో కూడా సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.దాని ముగింపు కార్యక్రమ వేదికగా రాఘవ డాన్స్ అకాడమీ 20వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 రోజున సిద్ధిపేటలోని ఎన్జీవోస్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10:35 గంటలనుండి 12:35 గంటల వరకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమ అనంతరం డాన్స్ నేర్చుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సిద్ధిపేట A.C.P.ని కలిసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలన్నీ తెలియజేసి ఈ కార్యక్రమానికి అతిథులుగా రావాలని ఈవెంట్ ఆర్గనైజర్ బైరి గిరి డాన్స్ మాస్టర్లు ప్రసాద్,సాయి తేజ్,బాబు మహారాజ్ ఆహ్వానించారు.

## పుణ్య శ్లోక లోకమాతా అహల్యా భాయ్ హోల్కర్ 300వ జయంతి.


**సిద్ధిపేట, మే 29(ప్రజాక్షేత్రం):** భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన ఈరోజు పుణ్యమూర్తి, మహారాణి అహల్యాభాయి హోల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సెమినార్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ హాజరైనారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు, టౌన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**
- **ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు సీపీఐ వినతి**

ప్రజాక్షేత్రం చేర్యాల **29 మే** చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఈమేరకు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామమంలో గొల్ల కురుమల కమ్యూనిటీ భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల సానుకూలంగా స్పందించి ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడుతామని హామీ ఇచ్చారు. చేర్యాలకు అభివృద్ధికి, చేర్యాల రెవెన్యూ డివిజన్, విషయంలో సానుకూలంగా ఉందని దీనికి ప్రజలు ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు రెవెన్యూ డివిజన్ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, పరమ శేఖర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.





## జూన్ 2వ తేదీన రాఘవ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం

- **హాజరుకానున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
- **రాఘవ డాన్స్ అకాడమీ నిర్వాహకుడు బైరి గిరి**

**సిద్ధిపేట, మే 29(ప్రజాక్షేత్రం):** రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు సమావేశంతో పాటు, 20వ వార్షికోత్సవాన్ని తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండవ తేదీన నిర్వహిస్తున్నట్లు రాఘవ డాన్స్ అకాడమీ వేసవి శిక్షణా శిబిరం నిర్వాహకుడు బైరి గిరి, డాన్స్ మాస్టర్లు ప్రసాద్, సాయి తేజ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 20 సంవత్సరాలుగా వేసవిలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం కూడా వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడారు. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమాన్ని రాఘవ డాన్స్ అకాడమీ 20వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ అవతరణ దినోత్సవమైన జూన్ రెండవ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలోని ఎన్జీవో కాలనీకి చెందిన సామూహిక భవనం(కమ్యూనిటీ హాల్)లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10:35 గంటల నుండి 12:35 గంటల వరకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో 500 మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో పాట సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖులు, డాన్స్ మాస్టర్లు, డాన్సర్లు, ప్రేక్షకుల సమక్షంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా డాన్స్ నేర్చుకున్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం ధ్రువ పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ప్రజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే వారు, నాయకులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేవలం బిల్డింగులు కడితే సరిపోతుందా..?



- **ఇంటిగ్రేటెడ్ స్కూళ్లపై సీఎం రేవంత్‌రెడ్డివి మాటలే**
- **మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.**

**హైదరాబాద్ మే 29(ప్రజాక్షేత్రం):**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లపై సీఎం రేవంత్‌రెడ్డివి మాటలే తప్ప చేతలు లేవని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆమె తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అసలు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లపై ప్రభుత్వానికే స్పష్టత లేదన్నారు. కేవలం బిల్డింగ్‌లు కడితే సరిపోతుందా అని ప్రశ్నించారు. స్కూళ్ల అంచనా వ్యయాన్ని సైతం రూ.80 కోట్ల నుంచి రూ.200 కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. అంతేకాకుండా వేరే రాష్ట్రం ఏజెన్సీకి వాటిని అప్పజెప్పే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో 6,052 మంది విద్యార్థులు ప్రముఖ విద్యా సంస్థల్లో ఐఐటీ, ఎంబీబీఎస్, ఐఐఎంలలో ర్యాంకులు సాధించారని.. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అసలు గురుకులాలకు ఏమీ చేయలేదని అంటున్నారని అన్నారు. ఎన్నో కొత్త గురుకుల కళాశాలలు కేసీఆర్ హయాంలో ఏర్పాటయ్యాయని అన్నారు. ప్రత్యేక శ్రద్ధతో గురుకులాలు నడపడం వల్లే మంచి ఫలితాలు వచ్చాయని.. ఇందులో రేవంత్ గొప్ప ఏమీ లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌స్‌ను తమ పార్టీ ఏనాడూ వ్యతిరేకించలేదన్నారు. ఇప్పుడు ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లను ఏం చేస్తారని నిలదీశారు. ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రేవంత్ మూసేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విద్యా కమిషన్ వేసి ఏడాది అవుతున్నా ఏం ఘనత సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లకే రేవంత్ ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నారని అన్నారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్సీ సురభివాణి దేవి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువే అని అన్నారు. విద్యా వ్యవస్థపై సమీక్షలు లేవని పేర్కొన్నారు.



# అభిమానులకు కుందనపు బొమ్మ సలహా

తాము ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ తో చిట్ చాట్ చేసే కొంతమంది హీరోయిన్స్ ఉంటారు. అలాంటి వారిలో మన సౌత్ స్టార్ హీరోయిన్ సమంత కూడా ఉంటుంది. నిన్న తన బర్త్ డే సందర్భంగా తనకు విషెష్ చెప్పిన అందరికీ తిరిగి రిప్లై ఇచ్చింది సమంత. ఓపికగా తన ఫ్రెండ్స్ పెట్టిన మెసేజ్ లు అన్నిటికీ ఆన్సర్ ఇచ్చింది. ఇక ఫ్యాన్స్ కి కూడా సమంత తన కృతజ్ఞతలు తెలిపింది. అంతేకాదు అభిమానులతో కొద్దిసేపు చిట్ చాట్ కూడా చేసింది. కొంతమంది ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్ ఇచ్చింది. అయితే ఒక అభిమాని సమంతని వెరైటీ ప్రశ్న అడిగాడు. ఇంతకీ అతను ఏం అడిగాడు అంటే " ప్రేమికులు టాటూ వేయించుకోవడం పై మీ అభిప్రాయం చెప్పండి అన్నాడు. దానికి సమాధానంగా సమంత ప్రేమించుకుంటే ప్రేమించుకోండి కానీ ఈ టాటూలు మాత్రం వద్దని అంటుంది ". ఈ విషయంలో కచ్చితంగా జాగ్రత్త వహించండి అంటుంది సాం. సమంత చెప్పిన ఈ టాటూ ఫిలాసఫీని భూతద్దం పెట్టి వెతికేస్తున్నారు నెటిజన్లు. ఒకప్పుడు సమంతకు టాటూలు అంటే ఇష్టం. కానీ ఇప్పుడు మాత్రం తన ఫ్యాన్స్ కి టాటూలు వేయించుకోకండి అంటుంది. అంటే ఎవరికోసమైతే మనం టాటూ వేయించుకుంటామో ఆ మనిషి మనతో లేకపోతే ఆ టాటూ చూసినప్పుడల్లా అతను గుర్తుకొస్తాడు. అందుకే తన ఫ్యాన్స్ కి టాటూలు గట్రా వద్దు.. ఆ విషయంలో జాగ్రత్త వహించండి అని చెప్పకొచ్చింది.

# మనసు చెప్పిందే వింటా

బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఓం శాంతి ఓం సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బ్యాక్ టూ బ్యాక్ వరుస హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇటీవల వరుసగా వివాదాల్లో చిక్కుకుంటుంది ఈ అమ్మడు. బిడ్డ పుట్టిన తర్వాత కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటున్న దీపికా ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తుంది. ఈ క్రమంలోనే డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా, ప్రభాస్ కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలో ఈ అమ్మడు నటించనున్నట్లు ప్రచారం నడిచింది. కానీ కొన్ని కారణాలతో ఆమెను తప్పించి దీపికా స్థానంలోకి త్రిప్తి డిమ్రిని తీసుకున్నారని టాక్. ఇక తాజాగా ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపికా అక్కడ మీడియాతో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "ఎప్పుడూ తన మనసు చెప్పేదే వింటానని దీపికా అన్నారు . జీవితంలో బ్యాలెన్స్డ్ గా ఉండాలంటే నిజాయితీ ముఖ్యమని,దానికే ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటానని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో వైరలవుతున్నాయి.





# జక్కన్నతో సహా సెలబ్రిటీలు మెచ్చిన సినిమా

కామెడీ డ్రామా మూవీగా ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి టాక్ తెచ్చుకుంది 'టూరిస్ట్ ఫ్యామిలీ'. తాజాగా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. మే 1న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాను జూన్ 2 నుంచి జియో హాట్‌స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ సినిమాలో శశికుమార్, సిమ్రన్ ముఖ్య పాత్రల్లో నటించగా దర్శకుడు అభిషాన్ జీవింత్ తెరకెక్కించారు. చాలా తక్కువ బడ్జెట్‌లో రూపొందినప్పటికీ భారీ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కేవలం రూ.10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా దాదాపు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టడం విశేషం. ఈ సినిమా చూసిన రాజమౌళి స్పందిస్తూ, "అద్భుతమైన సినిమా చూశా. హృదయాన్ని తాకింది, కడుపుబ్బా నవ్వించింది కూడా. అభిషాన్ కథను చక్కగా రచించి, అద్భుతంగా దర్శకత్వం వహించారు. ఇటీవల కాలంలో చూసిన బెస్ట్ సినిమా ఇదే. అందరూ తప్పకుండా చూడాలి" అంటూ ప్రశంసలు కురిపించారు. అంతేకాదు రజనీకాంత్, సూర్య, శివ కార్తికేయన్, నాని లాంటి కోలీవుడ్, టాలీవుడ్ స్టార్‌లు కూడా ఈ చిత్రంపై పాజిటివ్ రియాక్షన్స్ ఇచ్చారు.



# కలియుగంలో పుట్టిన ఏ శక్తీ దీన్ని ఆపలేదు

టాలీవుడ్ యంగ్ హీరో తేజా సజ్జా పేరు ఇప్పుడు తెలియని వారుండరు. గత ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన హనుమాన్ మూవీ ఎంతటి సంచలన విజయాన్ని అందుకుందే అందరికీ తెలిసిందే. ఈ మూవీతో పాన్ ఇండియా హిట్ కొట్టేసిన తేజ సజ్జా తరువాత ప్రాజెక్ట్ కి రెడీ అయిపోయాడు. తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్' టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. టీజర్‌లో 'కలియుగంలో పుట్టిన ఏ శక్తీ దీన్ని ఆపలేదు' అనే డైలాగ్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. మూవీలో మంచు మనోజ్ కీలకపాత్రలో కనిపించనున్నారు. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. మరి ఈ మూవీ ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



# వింటేజ్ లుక్ లో పవర్ స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో "ఓజీ" సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో గ్యాంగ్ స్టార్ పాత్రలో పవన్ కల్యాణ్ నటిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయినిగా నటిస్తుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ తోతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కోసం పవన్ అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తునారు.
తాజాగా ఈ సినిమా షూటింగ్ ముంబైలో మొదలైంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబై వీధుల్లో జోరుగా సాగుతోంది. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. ఈ వీడియోలో పవన్ కళ్యాణ్ వింటేజ్ బెల్ బాటమ్ పాంట్, స్టైలిష్ లుక్‌లో రగ్గడ్ లుక్, ఆయన స్వాగ్ తో కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో నెటిజన్లు "ఇది పవన్ కళ్యాణ్ కమ్‌బ్యాక్ మూవీ అవుతుంది" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. 'ఓజీ' సినిమా సెప్టెంబర్ 25, 2025న విడుదల కానుంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో తెగ వైరల్ అవుతుంది.

# ఆకట్టుకునేలా కన్నప్ప 'శ్రీకాళహస్తి'పాట

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, పాటలు, టీజర్లు, ట్రైలర్ కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి. తాజాగా ఈ సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని విడుదల చేశారు.'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, మంచు మోహన్ బాబు, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పౌరాణిక నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330